31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 18 ఫిబ్రవరి 2026 పేజీలు : 8


## కోటిలింగాల గోదావరి పుష్కరాలకు మాస్టర్ ప్లాన్

**-పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**-నాలుగువరుసల రహదారికి ప్రతి పాదన**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి, 17 :** వచ్చే ఏడాది రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలోపెట్టుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలగోదావరి,శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో మాస్టార్ ప్లాన్ తయారు చేయడానికి మంగళ వారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులతోకలిసి గోదావరి, ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. ధర్మపురి తోపాటు కోటిలింగాల గోదావరితీరా నికి పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం 2లో



### కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై సందిగ్ధంలో జీవన్...

### కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై ?

### జీవన్ రెడ్డి బిఆర్ఎస్ లేదా బీజేపీలో చేరుతారని ఉహాగానాలు..?

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇటీవలే తాను పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నానని చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటూ జగిత్యాల నియోజకవర్గంతో పాటు అటు రాష్ట్ర, ఇటు జిల్లా రాజకీయాల్లో తన ముద్ర వేశారు. ఇటీవలి కాలంలో జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలతో సీనియర్ నేత జీవన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం ఊపందుకుంది. ఇటీవలే జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల, రాయికల్ -2లో

# గులాబీ గూటికి జీవన్?

## సుల్తానాబాద్'మున్సి' పీఠంపై బిరుదు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17. :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్మన్గా బిరుదు రాధా కృష్ణ, వైస్ చైర్ పర్సన్ గా అంతటి పుష్పలత ఎన్నికయ్యారు. సోమ వారం కోరం లేక వాయిదా పడటంతో మంగళవారం రిటర్నింగ్ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పెద్ద విలియం ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ నూతన పాలకవర్గం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేసి పేరు తీసుకురావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ల తోపాటు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే ప్రమాణ స్వీకార అనంతరం విలేకరులతో 2లో

### నాటి బీఆర్ఎస్ కోట..

## నేడు కాంగ్రెస్ విశ్వాస కోట

**-మున్సిపల్ ఎన్నికల్లో 15 స్థానాలకు 15 గెలిపించి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు..**

**-మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా మంత్రి అడ్లూరి**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 17:** రాష్ట్ర కాంగ్రెస్ తో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీలో చర్చనీయ అంశంగా మారింది రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేరు.. కాంగ్రెస్ పార్టీ పెద్దల నుంచి మొదలుకొని రాజకీయ విశ్లేషకుల వరకు అందరు శేభాష్ అడ్లూరి అంటున్నారు. ఎందుకంటే ఇటీవల జరిగిన మున్సిపాల్ ఎన్నికల్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి మున్సిపాలిటిలోని 15 వార్డులకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 2లో

## కోటిలింగాల గోదావరి పుష్కరాలకు మాస్టర్ ప్లాన్

**మొదటి పేజీ తరువాయి....**ఉండడంతో వెల్గటూర్ బస్టాండ్ నుండి పెద్దవాగు వరకు కమాన్ నుండి కోటిలింగాల వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారు. రాష్ట్రరహదారి నుండి కోటిలింగాల వరకున్న ప్రస్తుత రోడ్డుకు ఇరువైపుల రైతుల భూములు సేకరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలానికి అనుకూలంగా ఉండే 150 ఎకరాల భూమిని పరిశీలించారు.అసమయం లో పంటలు ఉంటే క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు పంటనష్టం చెల్లించే చర్యలు చేపడతామని తెలిపారు. గోదావరి తీరంలో మరో 150 మీటర్ల పుష్కర ఘాట్ కూడ నిర్మిస్తామని, దీనితో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్, విద్యుత్తు, పిండ ప్రధాన షెడ్డులు, బట్టల మార్పిడిగదులు, మంచినీటి, విశ్రాంతి గదులు, అన్ని రకాల సౌఖర్యాలు కల్పించేందుకు వెంటకే ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రతి పాదనలు వెంటనే నిధుల మంజూరి కి ప్రభుత్వానికి పంపించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రం లో పుష్కరాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేస్తున్నట్లు తెలిసింది. కోటిలింగాల పుష్కర ప్రదేశాన్ని టైర్ 2 క్రిందప్రభుత్వం గుర్తించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్,ఆర్డీఓ మధుసూదన్, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీఓ వెంకట ప్రసాద్, ఆలయ ఈ ఓ కాంతారెడ్డి,సర్పంచ్ కోటయ్య ఆలయ చైర్మన్ రమేష్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ 'మున్సి' పీఠంపై బిరుదు



**మొదటి పేజీ తరువాయి....** మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం ప్రజలు అందించారని వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గత పాలకుల పాపానికి మున్సిపల్ పూర్తిగా నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైందని ఇక్కడ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న అప్పటి పాలకులు సుల్తానాబాద్ పై సవతి తల్లి ప్రేమను చూపారని గతంలో ఇక్కడ ఉన్న అన్ని కార్యాలయాలను సైతం తరలించుకు పోయారని మున్సిపల్ లో అధికారంలో ఉన్న వారు అభివృద్ధి మరిచి పాలనను సాగించాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి రాగానే సుల్తానాబాద్ ను అద్భుతంగా మలిచానని రానున్న రోజుల్లో మిగిలి ఉన్న పనులను పూర్తిస్థాయిలో చేపట్టి ఆదర్శ మున్సిపల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో ప్రజలు స్థానిక సంస్థ ఎన్నికలలో 53% ఓట్లను కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని వారి ఆలోచనకు అనుగుణంగా పట్టణానికి మరింత నూతన శోభను తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. ఐదు సంవత్సరాలు పాలించిన పాలకులు చేసింది శూన్యమని తెలిపారు. అధికార ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వివరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట నూతన పాలకవర్గం పాల్గొన్నారు.

# గులాబీ గూటికి జీవన్...?

**మొదటి పేజీ తరువాయి...**
మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా మోసిన వారికే కౌన్సిలర్ల బిఫాంలు కేటాయించాలని ఆయన వ్యాఖ్యనించగా, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వర్గానికి చెందిన వారికి పెద్దపీట వేసి జగిత్యాలలో 35 టిక్కెట్లు, రాయికల్లో 8 టిక్కెట్లు కేటాయించడంతో జీవన్రెడ్డి అధిష్టానం తీరుపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిఫాంలు ఆశించి భంగపడ్డ కార్యకర్తలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా పోటీ చేయించి వారికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి 15 సీట్లలో 9 మందిని గెలిపించుకున్నారు. అయితే బిఫాంల కేటాయింపులో తనకు అన్యాయం జరిగినా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవిని మాత్రం వలసవాదులుగా కాకుండా, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించాలని పార్టీ పెద్దలను కోరారు. అయితే మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికకు ఒక్క రోజు ముందు కూడా జీవన్ వర్గానికి చెందిన వారికే చైర్ పర్సన్ పదవి ఇస్తామని చెప్పి తీరా మున్సిపల్ చైర్పర్సన్ పదవిని కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ ప్రతిపాదించిన వారికే కేటాయించడంతో జీవన్ రెడ్డి అధిష్టానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తాను ఎన్ని రోజులు అవమానాలు భరించాలని, కాంగ్రెస్ పార్టీలో తాను కొనసాగాలా వద్దా అనే అంశం ఆలోచిస్తున్నానన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి జీవన్రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాజీ సీఎం కేసిఆర్తో మాట్లాడించినట్లు ప్రచారం జరిగింది. అయితే మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ సీనియర్ నేత అయిన జీవన్ రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ ఇంతలా మానసిక క్షోభకు గురి చేయడం సరికాదని, ఎన్నికల సమయం కాకుంటే తాను స్వయంగా వెళ్లి ఆయనతో మాట్లాడే వాడినని వ్యాఖ్యనించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభివృద్ధి కోసమే తాను ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నానని చెబుతూ పార్టీ వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే వర్గానికి ఎందుకు పెద్దపీట వేస్తున్నారని పలు సందర్భాల్లో అధిష్టానాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల వేళ తన వర్గానికి పార్టీ బిఫాంలు కేటాయించకపోవడంతో స్వతంత్రులుగా బరిలో నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రచారం చేసి ఏకంగా 9 మందిని కౌన్సిలర్లను గెలిపించుకున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల, రాయికల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ చిన్నభిన్నం చేశారని, దీంతోనే రాయికల్ మున్సిపాలిటీని కైవసం చేసుకుందన్నారు.

**పార్టీలో కొనసాగుతారా...పార్టీ మార్పు ఖాయమేనా..?**
నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా పేరు తెచ్చుకున్న జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఎంతో మంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులు అందరి కంటే జీవన్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు. కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా జీవన్ రెడ్డి పేరొందారు. 2020లో టిపిసిసి చీఫ్ గా జీవన్ రెడ్డికి అధిష్టానం అవకాశం కల్పిస్తుందని ప్రచారం జరిగింది. ఇప్పుడు పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో తగిన గౌరవం ఇవ్వడం లేదని ఆయన పలు సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణలో అధికారం దక్కించుకోగా, అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల నుండి ఎమ్మెల్యేగా గెలిచి ఉత్తర తెలంగాణలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకైక కాంగ్రెస్ ప్రతినిధిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2018 ఎన్నికల్లో జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేగా ఓటమి పాలైన, 2019లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో తొలి ప్రాధాన్యత ఓటుతో విజయం సాధించి శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఏకైక సభ్యుడిగా ఉంటూ శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా అధికార బిఆర్ఎస్ పై పోరాటం చేశారు. ఆ సమయంలో అప్పటి సీఎం కేసిఆర్ జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ లోకి రావాలని ఆహ్వానించిన ఆయన మాత్రం పార్టీ ఫిరాయించకుండా పార్టీ పటిష్టతత కోసం పని చేశారు. అయితే మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి. వేణుగోపాల్ జీవన్ రెడ్డికి ఫోన్ చేసి ఢిల్లీకి రావాలని కోరినట్లు ప్రచారం జరిగినా ఆయన మాత్రం జగిత్యాలలోని తన నివాసంలో ఉన్నట్లు సమాచారం. జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం కష్టమేనని, ఆయన బిఆర్ఎస్ లేదా బీజో లో చేరుతారని జోరుగా ప్రచారం ఊపందుకుంది.

## నాటి బీఆర్ఎస్ కోట..

**మొదటి పేజీ తరువాయి....**విజయం సాధించడమే ఇందుకు కారణం..

**ప్రజల విశ్వాసానికి పట్టాభిషేకం..**
మున్సిపాల్ ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయా లకు స్పష్టమైన సందేశం ఇచ్చారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.."ఇది గెలుపు అంటే గెలుపు మాత్రమే కాదు.. ప్రజల విశ్వాసానికి పట్టాభిషేకం".. ధర్మపురి రాజకీయ చరిత్రలో ఇది ఒక అపూర్వ ఘట్టంగా చెప్పుకోవచ్చు.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన 15 వార్డులకు 15 వార్డుల సంపూర్ణ విజయం కేవలం ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాదు ఇది ప్రజల మనసుల్లో కాంగ్రెస్ పాలనకు లభించిన నిర్దిష్టమైన ధృవీకరణగా చెప్పవచ్చు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిధ్యం వహిస్తున్న కోస్గి మున్సిపాలిటిలో మాత్రమే 16 వార్డులకు 16వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ధర్మపురిలో కనిపించిన ఈ ఏకపక్ష తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.

**నాటి బీఆర్ఎస్ కోటా.. నేడు కాంగ్రెస్ విశ్వాస కోటా..**
2009లో నియోజకవర్గాల పునర్ విభజనలో భాగంగా ఏర్పాడిన ధర్మపురి నియోజకవర్గం బీఆర్ఎస్కు కంచుకోటగా చెప్పుకునే వారు.. ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కాడతారని ఎవ్వరు ఊహించలేదు.. ఒక వైపు అధికారం మరో వైపు ధనం బలంతో ప్రతిష్టంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ వరుస విజయాలకు బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాని పనిగా రాజకీయ విశ్లేషకులు భావించారు. కాని 2023లో ధర్మపురి ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనపై ప్రజలు ఉంచిన బాధ్యతను ఏనాడు మరిచిపోకుండ ముందుకు సాగుతున్నారు..ఓడిని గెలిచిన ప్రజల మధ్య ఉంటు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగిన మంత్రి అడ్లూరికి పంచాయతీ ఎన్నికల్లో సైతం నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. నియోజకవర్గంలో మొత్తం 149 గ్రామ పంచాయతీలు ఉండగా 108 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. మున్సిపాల్ ఎన్నికల్లో 15 వార్డులకు 15 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిచించుకొని అడ్లూరి నేడు ధర్మపురి కాంగ్రెస్కు విశ్వాసకోటగా మార్చారు. మంత్రిగా తనకు హోదా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఒక సామాన్యుడిగా ముందుకు సాగుతున్నాడు.

**రాబోయే తరాలకు ఒక పాఠం..**
వరుస విజయాలకు ప్రధాన శక్తిగా నిలిచిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం రానున్న రోజుల్లో రాజకీయాల్లోకి వచ్చే వారికి ఒక పాఠంగా నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నది.. లక్ష్మణ్ కుమార్ రాజకీయ ప్రస్థానం ఒక సాధారణ కథ గా మనకు కనిపించినప్పటికీ అది ఒక ప్రేరణాత్మక ప్రయాణం. ఎన్ ఎస్ యూఐ విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ప్రయాణం, జెడ్పీటీసీగా ఎన్నికై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా సేవలు అందించి అడ్లూరి తాను ఎమ్మెల్యే కావాలనే కోరిక కోసం పట్టు వీడని విక్రమార్కుడిలా ముందుకు సాగారు. ఈతరుణంలో ఏన్నో ఓటములను చెవిచూసిన లక్ష్మణ్ కుమార్ ఎన్నో అవమానాలు భరిస్తు మరి ఎన్నో కష్టాలు మరియు కన్నీళ్లు పాలు అయిప్పటికీ ఏనాడు నిరాశ చెందలేదు.. విజయం వరిస్తుందనే ఆశతో తన పోరాటాన్ని కొనసాగించారు. చివరకి 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ ఓటర్లు ఆశీస్సులతో శ్రీలక్ష్మినర్సింహాస్వామి కటాక్షంతో ధర్మపురి ఎమ్మెల్యేగా విజయం సాధించి తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో చిరకాల కోరిన నేరవేర్చుకున్నారు. ఎమ్మెల్యేగా విజయం వరించిన కొద్ది రోజులకే ప్రభుత్వ విఫ్ గా నియమించబడటం.. మరి కొద్ది నెలల్లోనే రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి అవకాశం దక్కడం అన్ని కళ్ల ముందే జరిగిపోయాయి..

**అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా..**
ధర్మపురి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్లగా భావిస్తు ముందుకు సాగుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలో అర్హులైన వారికి తన శాఖ ద్వార ప్రభుత్వ ఫలాలను అందించడంతో పాటు నియోజకవర్గంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కరాం చూపిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలనకు అద్దం పట్టినట్లుగా నియోజకవర్గంలో ముందుకు సాగుతున్నారు.

ఆరు నెలల్లో సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం, కొత్త బస్సు డిపో, డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, రెవెన్యూ డివిజన్ కేంద్రం వంటి ప్రాజెక్టులు అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించారు. 2027లో రాబోయే పుష్కరాల కోసం ధర్మపురిని అందంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి భారీ నిధులు తీసుకువస్తామని చెప్పారు. ఇలా అభివృద్ధి, సంక్షేమం రెండు కలిపి మంత్రి అడ్లూరి ముందుకు సాగుతు శేభాష్ అడ్లూరి అనిపించుకుంటున్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట

### -ఇబ్రహింపట్నం విధ్యుత్ శాఖ ఎఇ సతీష్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (17) :** తెలంగాణ రాష్ట్రం లో విధ్యుత్ సమస్య పరిష్కారం కోసం ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇబ్రహింపట్నం మండంల ఎఇ సతిష్ అన్నారు. మండలం లోని వేములకుర్తి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఈ విద్యుత్ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో విద్యుత్ లోవోల్టేజీ సమస్యలు రాకుండా అవసరమైన మేర ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పలుచోట్ల విద్యుత్ మరమ్మతులకోసం సమావేశంలో చర్చించారు. విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని అదికారులను గ్రామస్తులు కోరారు.రైతులు కెపాసిటర్లు ఎర్పాటు చేసుకోవలని,విధ్యుత్ మరమ్మతుల సమయంలో జాగ్రత్తలు పాటించాలి సుచనలు చేశారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం,సహకార సంఘ మాజీ చైర్మన్ అంకతి రాజన్న, లైన్ మైన్ కోలిపాక రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, నాయకులు బుడుత సుదర్శన్ , బుర్రి ముత్యం,మాలేపు శంకర్, రాధరపు దేవదాస్,కారం ఇంద్రయ్య, రౌతు రాజరెడ్డి,మాలేపు అంజయ్య, పట్నం నర్సయ్య, గుడ్ల ప్రతాప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

### -2నెలల 20 రోజులకు 2,లక్షల 97వేల 866 రూ,ల ఆదాయం




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం ఆలయ నిర్వాహకులు లెక్కించగా,2 నెలల 20 రోజులకు గాను 2 లక్షల97వేల 866 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఈఓ కాంతారెడ్డి తెలిపారు.నిత్యం భక్తుల తాకిడి అధికమౌతున్నా అందులో శివరాత్రి ఉత్సవంలో వేల సంఖ్యలో భక్తులు వచ్చినా హుండీ ఆదాయం అంతంత మాత్రమే సమకూరడానికి కారణం తెలియని పరిస్థితి.చిన్న చిన్న ఆలయాల్లో కూడా కేవలం ఒక శివరాత్రి,లేదా జాతరలాంటి ఉత్సవాలకే లక్షల్లో హుండీ ఆదాయం సమకూరు తున్న పరిస్థితి చూస్తున్నాం. కాని భక్తుల ఆధరణ పెరుగుతున్నా రెండు, మూడు నెలలకు కూడా అనుకున్న స్థాయిలో కోటేశుని హుండీ ఆదాయం పెరగడం లేదు. దీనిపై ఆలయ కమిటీ దృష్టిపెట్టి ఇప్పటికైనా లోపాలను గమనించి హుండీ ఆదాయం పెంచే చర్యలు చేపడితే బాగుంటుంది. శివరాత్రి ఉత్సవంనాడు అభిషేకం టిక్కెట్ల ద్వారా 60 వేల 6వందలు, ప్రత్యేక దర్శనం ద్వారా 95 వేల 50 రూపాయలు, మొత్తం1లక్ష 55 వేల,650 రూపాయల ఆదాయం సమ కూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమౌళి, తహసిల్దార్ శేఖర్, సర్పంచ్ కోటయ్య, పోలీస్ సిబ్బంది, చైర్మన్ రమేష్,ధర్మకర్తలు,మహిళ సేవా సభ్యులు,అర్చకులు పాల్గొన్నారు. మహాశివరాత్రి జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కార్యనిర్వాహ కులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 17 :**

ఎండపల్లి మండలం కేంద్రంలో మంగళవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ధర్మపురి అభివృద్దే మా లక్ష్యం

### -పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం
### -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు
### -మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి రాజేష్



**చురకలు విలేకరి,ధర్మపురి, ఫిబ్రవరి 17 :** రాబోయే కాలంలో ధర్మపురి పట్టణాన్ని అభివృద్ధి చేసి సౌకర్యాలు మెరుగుపరుస్తామని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ లు తెలిపారు. తమపై నమ్మకంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ పదవి అందించిన ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ లో కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో తమకు ఈ పదవి వరించిందని తమపై పెట్టిన బాధ్యతను ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ధర్మపురిని అభివృద్ధి బాటలో నడిపిస్తామని నాగలక్ష్మి రాజేష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందజేస్తూ పట్టణాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. రాబోవు గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ ధర్మపురి కి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. తమ పై నమ్మకంతో అధిష్టానం ఇచ్చి అవకాశాన్ని నిలబెట్టుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రజలందరికీ ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ సౌకర్యాలు మెరుగుపరుస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సహకరించిన పార్టీ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 5వ,14వ వార్డు లలో తమ గెలుపు కు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఫిబ్రవరి (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం కేంద్రం లోమండల మాజీ కో ఆప్షన్ ఏలేటి చిన్నారెడ్డి కుమార్తె హిత రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులను విధ్యర్దులను అందజేశారు. ఈసందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి,ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, నాయకులు నెమురి సత్యనారాయణ ప్రధాన ఉపాధ్యాయులు రాజన్న ఉపాధ్యాయులు విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథను సందర్శించిన ట్రైన్ డిపిఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం పిబ్రవరి (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంమండలంలోని డబ్బా గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ వాటర్ గ్రేడును మంగళవారం శిక్షణ డిపిఓ రేవంత్ సందర్శించారు. భగీరథ గ్రిడ్ వద్ద ఎక్కడ నుంచి నీళ్లు వస్తున్నాయి ఏ విధంగా ఫిల్టర్ అవుతున్నాయి రోజు ఎన్ని లక్షల నీళ్లు ఫిల్టర్ అవుతున్నాయి ఫిల్టర్ అయిన నీళ్లు మోటార్ పంపుల ద్వారా గుట్టపై ఉన్న వాటర్ ట్యాంకు పంపించి జగిత్యాల జిల్లాలోని మున్సిపాలిటీలకు.గ్రామాలకు పంపిస్తున్నట్లు భగీరథ ఏఈ మల్లేశం ట్రైని డిపిఓ రేవంత్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ గణేష్.భగీరథ ఎఈ మల్లేశం పంచాయతీ కార్యదర్శులు రవళి,రామకృష్ణ పాల్గొన్నారు.

## కోటిలింగాలలో కెసిఆర్ జన్మదిన వేడుకలు





**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పురస్క రించుకొని వెల్గటూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన పేరున అర్చన చేయించారు.కేకు కోసి స్వీట్లు,పండ్లు పంపిణి చేపట్టి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూపాక కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సర్పంచులు కోటయ్య, సుధాకర్, మూగల సత్యం, రంగు తిరుపతి,కొప్పుల విద్యాసాగర్, రామిళ్ల సనిల్,అనుమాల తిరుపతి,సంకోజు తిరుమల్,యాగండ్ల తిరుపతి, ద్యావనపల్లి ఎల్లయ్య,తదితర నాయకులు,ప్రజాప్రతి నిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17:** సీనియర్ సిటిజెన్లు, పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన సమిండ్ల వాణి శ్రీనివాస్ దంపతులను మంగళవారం వారి స్వగృహంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చాలు అందించి, మెమంటోలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమిండ్ల వాణి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ వయోవృద్ధులకు చేస్తున్న సేవలను అభినందించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్ల కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, నాయకులు పి. అశోక్ రావు, వి. ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, కే. ఆంజనేయులు, బాలయ్య, ఎం. డి. యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఇక్బల్, జాఫర్, బొల్లం విజయ్ పాల్గొన్నారు.

## రామగుండం మేయర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మహంకాళి స్వామిని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ గోదావరిఖని లోని అయిన స్వగృహంలో మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సహకారంతో మరింత అభివృద్ధి చేయాలని, ప్రజలకు మంచి పరిపాలన అందించాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బజారు మల్లేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమిల్ మహమ్మద్ లు పాల్గొన్నారు.

## నారాయణపూర్ రోడ్డు సమీపంలో కారు బైకు డీ ఒకరి మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ రోడ్డు సమీపంలో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిలో మంగళవారం రాత్రి 7:30 గంటల సమయంలో కారు బైక్ ఢీకొని రాజు అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించారు, రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కారులో సిరిసిల్ల వైపు వెళ్తుండగా కామారెడ్డి కి చెందిన రాజు బైక్ టి ఎస్ 17 ఈ 79 72 నెంబర్ పై సిరిసిల్ల నుండి కామారెడ్డి వైపు వెళ్తుండగా నారాయణపురం రోడ్డు సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు, ఈ సంఘటనలు బైకు కారు ధ్వంసమయ్యాయి. మరణించిన వ్యక్తి సెల్ ఫోను పాడవ్వడంతో వారి బంధువులకు సమాచారం చేరవేయలేకపోయారు, ఈ విషయాన్ని ఎల్లారెడ్డిపేట పోలీసులకు అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనదారులు సమాచారం అందించగా ఎల్లారెడ్డిపేట పోలీసులు సంఘటన స్థలం చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి,తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు ,

## శివ పరాశక్తి పీఠంలో అన్నంతో పంచామృతాలతో అభిషేకం

### -భక్తులకు అన్నప్రసాద వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివపరాశక్తి పీఠంలో అమావాస్య సందర్భంగా మంగళవారం పీఠంలోనీ శివ లింగానికి అన్నంతో విశేష అభిషేకం జరిగింది.పీఠంలో నిర్వహించిన ఈ అభిషేకంలో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చారు, పీఠాధిపతి మహోహర్ రాజు గురూజీ భక్తులం దరికీ శివ లింగానికి పంచామృతాలతో అభిషేకం జరిపించడం తో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. భక్తి శ్రద్ధలతో అన్నంతో శివుడికి అబి,షేకం చేసుకున్న భక్తులు శివానుగ్రహానికి పాత్రులు అయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు,

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 17:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బిఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలగేటి అనిల్ కుమార్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్, పార్టీ మండల కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మ హేష్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురి చైర్ పర్సన్‌కు శుభాకాంక్షల వెల్లువ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 17 :** ధర్మపురి మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన వేముల నాగలక్ష్మి రాజులను మంగళవారం బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి రాజులకు పుష్ప గుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచిత ధర్మరాజు, నీలం నందిని సంతోష్, గట్టు శారద గంగారాం, మాజీ సర్పంచులు తాండ్ర అశోక్ రావు,జక్కుల శ్రీనివాస్,బండారి మహేష్, రెంటం శ్రీధర్,మామిడాల శ్రీను , శ్రీకాంత్ తదితరులున్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** గ్రామాభి వృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి పై పలు తీర్మానాలు చేయడం జరిగింది. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, పున్నశీ.మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 17 :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం ధర్మపురి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయురారోగ్యాలతో ఉండాలని స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నందిచౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు సంగి శేఖర్, ఓడ్నాల మల్లేశం,చిలువేరి శ్యాంసుందర్,చిర్నేని నర్సయ్య, పెరుమాండ్ల ఎల్లగౌడ్, సయ్యద్ ఆసిఫ్, షమీమా, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17.** సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి అంతటి పుష్పలత ను మంథని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో వైస్ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి అంతటి పుష్పలత ను మంథని మండల పార్టీ తరుపున మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,జిల్లా మీడియా ఇంచార్జీ అరెల్లి కిరణ్ నాయకులు గోవిందుల రమేష్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా కార్మిక నాయకునివే జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (బసంత్ నగర్) ఫిబ్రవరి 17.** పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకుడు పోతుల ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా ఫ్యాక్టరీ అధ్యక్షుడు బయ్యప్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రసాద్ కు మిత్రులు శ్రేయోభిలాషులు హాజరై ఆయన చే కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. పలువురు అభిమానులు శాలువాతో సత్కరించారు. పలువురు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోతుల ప్రసాద్ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మ దిన వేడుకల్లో ఈదునూరి నారాయణ, జెసిబి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, మేడ గోని రమేష్ గౌడ్, చింత గింజ రమేష్, అభిమన్యు సింగ్ ,మోత్కూరి శ్రీనివాస్, భాస్కర్ ,ఎడ్ల శంకర్, తదితరులు హాజరై పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 17 :** నూతనంగా గెలిచిన ఉపసర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలి అని కమాన్‌పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంక సూచించారు. మంగళవారం కమాన్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉప సర్పంచ్లకు ,వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణా తరగతులను ఎంపీడీవో సాదినేని ప్రియాంక,ఎంపీఓ బత్తుల సౌమ్య ప్రారంభించారు.ఈ శిక్షణా తరగతులకు గాను అల్లి రామ్మోహన్, బచ్చల ప్రసాద్, పిడుగు రవి, మండే వేణుగోపాల్ లు వారికి శిక్షణ ఇచ్చారు.ఉప సర్పంచ్లు మరియు వార్డు సభ్యుల విధివిధానాలను శిక్షకులు క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ...గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు



అన్నారు.అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకున్న నాడే గ్రామాభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చే నిధులను దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధిలో వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉన్నచో వార్డు సభ్యులు ఉపసర్పంచ్ కీలకపాత్ర వహించి ఉదాహరణకు గ్రామంలో త్రాగునీటి సమస్య,డ్రైనేజీల పూడిక తీత, మరియు ప్రజల వ్యక్తిగత సమస్యలను పాలకవర్గం తప్పకుండా తీర్చాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ ఐదు రోజులు పాటు కొనసాగుతుందని ప్రతి ఒక్కరు శ్రద్ధగా విని వాటిని పాటించాలని ఎంపీడీవో సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎరుకల వంశీకృష్ణ, ఉప సర్పంచులు అంబీరి రాజేందర్,రఫీక్ సోహెల్, చొప్పరి శేఖర్,రాజ మహేందర్, తిరుపతి,ఉడ్నాల శ్రీనివాస్,వార్డు సభ్యులు బొడ్డు రవి, పిడుగు సది, గాదే లత, వడ్లకొండ వసంత, గరిగంటి కృష్ణ, దామెర దేవయ్య, పంజా సాయిరాం గౌడ్, చొప్పరి సంతోష్, సుల్తానా, పిడుగు కవిత, మెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసంలో ప్రభుత్వం ద్వారా మౌళిక సౌకర్యాలు కల్పించండి

**-ఇఫ్తార్ వేళల్లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి, ట్రాఫిక్ చాలన్లను మినహాయించండి**

**-ఫుట్ పాత్, చిరు వ్యాపారులు, హోటళ్లు, హరీస్ స్టాల్స్, కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయల షాపులకు మినహాయింపు కల్పించండి**

**-జిల్లా కలెక్టర్ కు, సీపీ కు, మున్సిపల్ కమిషనర్ కు, విద్యుత్ ఎస్ఈకి ఎంఐఎం నేతల వినతి పత్రం**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, ఫిబ్రవరి 17 :** ఫిబ్రవరి 19వ నుంచి పవిత్రమైన రమజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, ముస్లిం కాలనీల్లో అధికారులు చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, జిల్లా సీపీకి,నగరపాలక సంస్థ కమిషనర్‌కు జిల్లా ట్రాన్స్కో ఎన్పీడీసీఎల్ ఎస్ఈలకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు.రంజాన్ పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ నెలలో నగరంలో ముస్లిం కాలనీల్లో,మస్జిద్‌లలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.మసీదుల వద్ద నీటి ట్యాంకర్ల ఏర్పాటు చేయడంతో పాటు,నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు.నగరంలో మసీదుల వద్ద అదనపు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డ్రైనేజిలను శుభ్రపరచాలని,మస్జిద్‌లలో పనిచేస్తున్న ఇమామ్‌లకు,మౌజన్‌లకు జీతాలు రిలీజ్ చేయాలన్నారు.రంజాన్ నెల కోసం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విధంగా అన్ని మున్సిపల్ ఏరియాలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు.దింతో పాటు నగరంలో కిరాణా షాపులు,ఫ్రూట్స్,కూరగాయలు,హోటల్స్ ,హరీస్ స్టాల్స్‌లకు 24గంటలు అందు బాటులో ఉండే విధంగా చూడాలని, పుట్ పాత్‌లవద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌కు.. పోలీస్ కమిషనర్‌కు నగరపాలక సంస్థ కమిషనర్కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు.వేసవికాలం దృష్ట్యా రంజాన్ నెలలో నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాల న్నారు.స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద లైటింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.. చెత్త సేకరణ పూర్తి స్థాయిలొ చేపట్టాలని చెత్త సేకరణ ఆటోలు పూర్తిగా అన్ని కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్,ఏసీపీలు మాట్లాడుతూ రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు.మసీదుల వద్ద శామియానాలు,వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ నెలకు సంబంధించి ఏర్పాట్లపై త్వరలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. అన్ని కాలనిల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. మంచినీటి ట్యాంకర్లు అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు..ఓవర్ లోడ్ పడినప్పుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అదనంగా ఉంచడంతో పాటు మొబైల్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.. అదనపు శానిటేషన్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.. ఎంఐఎం నేతలు కోరిన విధంగా రంజాన్ మాసం సందర్భంగా షాపులు 24 గంటలు నడుపుకోవడాన్ని పరిశీలించాలన్నారు.. పుట్ పాత్‌లపై ఉండే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రంజాన్ నెలలో ఇఫ్తార్‌తో పాటు సహార్ సమయాల్లో తనిఖిల పేరుతొ,చాలన్ల పేరుతో ఇబ్బందులు కలిగించద్దని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని టౌన్ ఏసీపీకికు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీలు హాఫీజ్ యూసుఫ్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్లు మొహసీన్ మొహియుద్దీన్,మాజిద్ హుస్సేన్, నాయకులు బాబుజానీ, అరిఫ్ అహ్మద్, తాజుద్దీన్, షబ్బీర్, శ్రీనివాస్, రాజు, సురేశ్, సుధాకర్, అక్బర్, వాజిద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరిస్తా




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 17 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రజల దాహార్తి తీర్చి త్రాగునీటి సమస్యను పూర్తిగా తొలగిస్తారని గ్రామసర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు.పలువురు కలవచర్ల గ్రామస్తులు త్రాగునీటి సమస్య పై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఆమె వెంటనే మిషన్ భగీరథ అధికారులను పిలిపించి ఆగిపోయిన పనులను గురించి వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే వేయాలని సైట్ క్లియరెన్సు ఇప్పించారు. దీంతో మిషన్‌భగీరథ పైప్లైన్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి.ఆయా పనులను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పరిశీలించారు.వెంటనే పనులు చేస్తున్న గ్రామసర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామిలను గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# రోగులకు సదవకాశం ప్రతిమ బస్సు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, ఫిబ్రవరి 17 :** రోగులకు సదవకాశం ప్రతిమ బస్సు అని కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్ అన్నారు.కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ప్రతి మంగళవారం కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రికి బస్సు సేవలు అందుబాటులో ఉంటాయని జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, ఉపసర్పంచ్ గడ్డం రాజ మహేందర్ అన్నారు. ప్రతిమ ఆసుపత్రి బస్సు ను ప్రారంభించడం జరిగింది. రోగుల సౌకర్యార్థం వారానికి ఒక మారు జూలపల్లి గ్రామానికి వస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉద్దమారి పద్మ, బొల్లంపల్లి సంతోష్ కుమార్, ఇరుగురాల రాజు, ఇరుగురాళ్ల రమేష్,సోప్పరి సంతోష్ కుమార్,ఇరుగురాల జీవనజ్యోతి వేముల సత్యనారాయణ ,బండి శంకర్ వార్డు సభ్యులందరూ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది ఈ యొక్క నిరంతర సేవలు ప్రతి మంగళవారం జూలపల్లి గ్రామ ప్రజలకు అందించేలా కృషి చేయడం జరిగింది ఈ యొక్క అవకాశాన్ని జూలపల్లి గ్రామ ప్రజలందరూ వినియోగించుకోగలరని కోరారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 17 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు తాటికొండ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణత్యాగ్యానికి సిద్ధపడ్డ వ్యక్తి కెసిఆర్ అని పేర్కొన్నారు.కెసిఆర్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్,జాబు సతీష్,కొట్టే భూమయ్య,చిందం తిరుపతి, పెండ్లి నారాయణ,చిన్న రాయుడు,గాదె సదయ్య తోట వీరయ్య, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీ కొత్త కార్యవర్గానికి అనేక సవాళ్లు

**-హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రోంటాల సుహాసిని**



(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

హుజురాబాద్ మున్సిపాలిటీ కొత్త కార్యవర్గానికి అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి.మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఏడాదికి రూ.2.50కోట్ల పన్నులు వసూలు కావాలి.ఇక్కడ వసూలయ్యే పన్నులు,మున్సిపాలిటీకి వచ్చే కిరాయిలు ,ఇతర ఆదాయం కనీసం పారిశుధ్య కార్మికుల వేతనాలకు కూడా సరి పోవడం లేదు.పారిశుధ్య కార్మికుల వేత నాల చెల్లింపు నెలకు రూ.30 లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే గ్రాంటుల పైనే మున్సిపాలిటీ ఆధారపడింది. వందశాతం పన్నుల వసూళ్లు,సిబ్బందిపై అజమాయిషీ, ప్రతిరోజూ పారిశుధ్య నిర్వహణ,వాహనాల నిర్వహణ, విద్యుత్ బిల్లుల చెల్లింపు,తాగునీటి సరఫరా, శివారు కాలనీల్లో రోడ్ల నిర్మాణం,రోడ్ల నిర్వహణ,పట్టణంలో డివైడర్ల నిర్వహణ, హరితహారం,అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట,కొత్త గృహాలకు,నిర్మాణాలకు అనుమతులు తదితర కార్యక్రమాలు చేయాల్సి ఉంది.ప్రతిరోజూ సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహించాల్సిఉంది.ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ..మున్సిపాలిటీని ముందుకు తీసుకుపోవాల్సిఉంది. పట్టణం శివారులో మున్సిపల్ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వెలసిన అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.ఇందులోనూ రాజకీయ ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉంది.అయితే ఎన్నికల బదిలీల నేపథ్యంలో కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయీద్ ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.ఐతే అయన ఇక్కడే కొనసాగుతారా?లేక కొత్త కమిషనర్ వస్తారా?అన్నది తెలియాల్సి ఉంది. మున్సిపల్ చైర్మన్గా రొంటాల సుహాసిని,వైస్ చైర్మన్గా గూడూరి అంజలి,బిఆర్ఎస్,కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారాలు చేసారు.సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాల్సి ఉంటుంది. ఏడాది కాలంగా ఇక్కడ కార్యకవర్గం లేదు. అధికార యంత్రాంగంపైనే ఆధారపడి పాలన నడుస్తోంది. ప్రస్తుతం కొత్త కార్యవర్గం రాకతో సమస్యల పరిష్కారం కోసం అందరూ కార్యవర్గం వైపు చూస్తున్నారు.సమస్యల పరిష్కారంలో,ప్రజలకు పాలన చేరువ చేయడంలో మున్సిపాలిటీ కొత్త కార్యవర్గం ఏ మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాల్సిందే.

# బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు త్వరలో ప్రమాణ స్వీకారం

**-బిఆర్ఎస్,కాంగ్రెస్లతో హుజురాబాద్ అభివృద్ధి అసాధ్యం**

**-బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మల రెడ్డి**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఫిబ్రవరి 17 :**

హుజురాబాద్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థులు త్వరలోనే ప్రమాణ స్వీకారం చేస్తారని,బిఆర్ఎస్, కాంగ్రెస్లతో హుజురాబాద్ పట్టణ అభివృద్ధి అసాధ్యమని బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మలా రెడ్డి అన్నారు.మంగళవారం ఆమె హుజురాబాద్లో విలేకరులతో మాట్లాడుతూ...మున్సిపాలిటీలో టిఆర్ఎస్ 8,కాంగ్రెస్ 16,బిజెపి 5, స్వతంత్రులు 1స్థానంలో విజయం సాధించారని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో,నేటి కాంగ్రెస్ పాలనలో హుజురాబాద్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. హుజురాబాద్ అభివృద్ధి,ప్రజల సమస్యల పట్ల ఆ పార్టీలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు.ఆ రెండు పార్టీలు హుజురాబాద్ పట్ల అవలంబించిన విధానాలకు బీజేపీ పూర్తి వ్యతిరేకమన్నారు.ప్రజావ్యతిరేక పార్టీలకు బిజెపి మద్దతు ఉండదని,ప్రజల శ్రేయస్సు,అభివృద్ధి కోసమే బిజెపి ఆలోచన చేస్తుందన్నారు.హుజురాబాద్ మున్సిపాలిటీలో ఏ పార్టీకి కూడా బిజెపి మద్దతు ఉండదని,ఆ దిశలోనే నేటి కౌన్సిలర్ల ప్రమాణస్వీకరణ కార్యక్రమాన్ని కూడా వాయిదా వేసుకున్నామని వెల్లడించారు.ప్రజా సమస్యలపై బీజేపీ కౌన్సిలర్లు ప్రశ్నిస్తారని, అవసరమైతే ఉద్యమిస్తారని ఆమె స్పష్టం చేసారు.

## కోతుల ఎరివేతకు ఆర్య వైశ్య సంఘం విరాళం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** కోతుల బెడద ఉండడంతో నివారించేందుకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అన్ని కుల సంఘాల సమక్షంలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రతి ఇంటికి రూ.250చొప్పున ఇచ్చేందుకు తీర్మానించారు.అందులో భాగంగా వైశ్య సంఘం తరపున రూ.11500 నగదును సర్పంచ్ ఎలగందుల నరసింహులు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రవి గుప్తా,చకినం మధు గుప్తా,బొమ్మకంటి రాజయ్య గుప్తా, గంప నాగేంద్రం గుప్తా,నవ్వోత్ రాముగుప్తా,తోట శ్రీనుగుప్తా పాల్గొన్నారు.

# సిరిసిల్లలో మినీ స్టేడియం జిల్లాస్థాయి పోటీలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రెండో ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025-26 సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సిరిసిల్లలోని మినీ స్టేడియం లో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో చొప్పదండి, మానకొండూరు, సిరిసిల్ల, వేములవాడ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన క్రీడాకారులు, బాల బాలికలు ఫుట్బాల్ , సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్ ,బాస్కెట్బాల్, వాలీబాల్, కబడ్డీ , కోకో, బాక్సింగ్, కిక్ బాక్సింగ్ మరియు కరాటే మొదలగు




జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగింది. ఇందులో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. అయితే ఈ జిల్లాస్థాయి సీఎం కప్ 2025-26 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల ఆర్డిఓ సిహెచ్. వెంకటేశ్వర్లు గారు మరియు సిరిసిల్ల ఎమ్మార్వో మహేష్ గారు, సిరిసిల్ల ఎంఈఓ రఘుపతి సారు మరియు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ.రాందాస్ గారు ఎస్జీఎఫ్ సెక్రెటరీ ఏన్ శ్రీనివాస్ రెడ్డి మరియు తదితర టీజీ పెట టీఎస్ పెట వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినారు. అయితే ఇట్టి జిల్లా స్థాయి పోటీలు మూడు రోజులు అనగా ఈనెల 17 18 19 తేదీ వరకు ఆయా క్రీడాంశాల వారీగా జరగనున్నాయి అని జిల్లా యువజన మరి క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్ తెలియజేశారు.



## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక



**చురకలు విలేకరి,ముస్తాబాద్, ఫిబ్రవరి 17 :** గంభీరావుపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్ లింగన్నపేట పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థిని భూక్య ఆక్షిత,7వ తరగతి విద్యార్థిని తేజవత్ వసంతలు రాష్ట్రస్థాయి క్యారం పోటీలకు ఎంపిక కావడం జరిగింది.18నుండి గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు ఇద్దరూ పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ తెలిపారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం,ఉపాధ్యాయ బంధం అభినందించారు.

## సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 17 :** వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మంగళవారం సీఎంఆర్ చెక్కులను హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటిటికి వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..సీఎంఆర్ తో పేద ప్రజలు అనారోగ్య బారిన పడినప్పుడు ఎంతో ఉపయోగం పడుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిలువేరు విజయ్,పొన్నాల రాజేష్,మడ్డి ప్రశాంత్, పల్లెర్ల అఖిల్ సిలువేరు రంజిత్ తదితరులు ఉన్నారు.

## కన్నాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** పాలకుర్తి మండలం కన్నాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మంథని నియోజకవర్గం లోని పాలకుర్తి మండలం కన్నాలలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు కన్నాల మాజీ ఎంపిటిసి ఎంఎ. అతిక్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు ఖాదర్ పాషా ఆధ్వర్యంలో భీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కేసీఆర్ జన్మదినం సందర్భంగా కన్నాల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల కృష్ణ , సీనియర్ నాయకులు తాటిపాముల లక్ష్మయ్య,మైనార్టీ నాయకులు సర్వర్ బేగ్ , సీనియర్ నాయకులు తగురం సతీష్ , మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ బాబుజాని ,విద్యార్థి నాయకులు మాటురి శశి కుమార్ గారు,ఇంతియాజ్, వసీం,తౌసిఫ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు, యువకులు, కేసీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్కు సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మంగళవారం సుల్తానాబాద్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా రాధాకృష్ణను కలిసిన కాపు సంఘం నాయకులు పూలమాల, శాలువాతో సత్కరించారు.చైర్మన్గా బిరుదు రాధాకృష్ణ ఎన్నికకు సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కందుకూరి అంజయ్య,పెద్దపల్లి నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం ఇంఛార్జి పూదరి కిషన్,నాయకులు దాసరి రాజేశం, పూరెళ్ల రాజయ్య,తోట రమేష్,బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశొక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసి సంబరాలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్లలోని అన్ని గ్రామాల్లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మొక్కలు నాటారు.పలు దేవాలయాల్లో బి ఆర్ ఎస్ శ్రేణులుప్రత్యేక పూజలు చేసి కేసీఆర్‌గారి ఆయురారోగ్యాలతో వుండాలని కోరారు.ఈ సందర్భంగా తోట ఆగయ్య తెలంగాణ కోసం త్యాగం చేసిన మహానేత కేసీఆర్ అని,ఆయన చూపిన దారిలోనే ముందుకు సాగి ప్రతి గ్రామంలో,ప్రతి వార్డులో గులాబీ జెండా



ఎగరేయాలనీ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.జిల్లా కేంద్రంలోని నాయకులు కార్యకర్తలతో పాటు పలు మండల నాయకులు,యువకులు భారీగా కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి ,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపెల్లి లక్ష్మి నారాయణ,రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంబాల మల్లారెడ్డి,మ్యాన రవి,బొల్లి రామ్మోహన్,సత్తర్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేటలో**

ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు కార్యాలయం లో మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు మండల పార్టీ అధ్యక్షులు వరస కృష్ణా హరి,సర్పంచులు ఎలగందుల నరసింహులు అందె సుభాష్‌లు మాజీ ఎంపీపీ పెల్లి రేణుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కెసిఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు జరిపారు.లక్ష్మణరావు కు మనుమడుకెసిఆర్ పుట్టిన రోజైన మంగళవారం మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణ్‌రావుకు మనుమడు జన్మించడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చీటీ లక్ష్మణ రావుకు అభినందనలు తెలిపారు. మీ నాన్న వాసుదేవరావు పేరు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్లు కలిసేటట్టు మీ మనుమడికి పేరు పెట్టాలని పలువురు లక్ష్మణరావు కోరారు.

# మళ్ళీ వచ్చేది కేసీఆరే

## -హుజురాబాద్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 17 :** రాష్ట్రంలో మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, మరోసారి సి ఎం గా కేసీఆర్ మళ్ళీ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల ముంగిటకు తీసుకువెళ్తారని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజురాబాద్లో బి ఆర్ ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ కూడలి వద్ద బి ఆర్ ఎస్ సీనియర్ నేత గందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. కేసీఆర్ జిందాబాద్, నెక్స్ట్ సీఎం కేసీఆర్,కేసీఆర్ లాంగ్ లివ్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్బంగా బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు గందె శ్రీనివాస్,వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ తెలంగాణ కోసం నాడు టీఆరెస్ స్థాపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలను చైతన్యం చేసారని,ఉద్యమించారని,అన్ని పార్టీలను ఒప్పించి ప్రజాస్వామ్య యుతంగా తెలంగాణ సాధించి ముఖ్యమంత్రిగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసారని ప్రశంసించారు. కాళేశ్వరం ప్రాజక్టు గోదావరి జలాలు,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,కల్యాణలక్ష్మి, గురుకుల




పాఠశాలలు, దళితబంధు వంటి ఎన్నో పథకాలు అమలు చేసారని,యూరియా కొరత లేకుండా చేసారని, రైతుబంధు, రైతుబీమా ఇచ్చారని, విద్యుత్ ఒక్క నిమిషం కూడా పోకుండా ఇచ్చారని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందని, కేవలం అధికార దుర్వినియోగంతో అక్రమాలకు పాల్పడి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ కేసీఆర్ కు ప్రజలు పట్టం కడతారని అన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు బండ సింధూజ, కేశిరెడ్డి లావణ్య, మంజుల, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాజ ముత్యం రాజు, ముక్క రమేష్, మారేపల్లి సుశీల, విడపు రాజు, గఫార్, నల్ల బాలరాజు, రేణుక, కొలిపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సర్కారు స్నాక్స్ ప్రారంభం

## -యేకిన్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌లో ప్రారంభించిన కౌన్సిలర్ శిరీష-శేఖర్

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 17 :** పదో తరగతి విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సాయంకాలపు అల్పాహారం స్నాక్స్ పంపిణీ కార్యక్రమం కోరుట్ల పట్టణంలో ప్రారంభమైంది పట్టణంలోని 6వ వార్డు యేకిన్‌పూర్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ శిరీష--శేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత శ్రద్ధ పెట్టేందుకు ప్రభుత్వం ఈ స్నాక్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు పౌష్టికాహారం అందడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు శ్రీనివాస స్వామి రాజిరెడ్డి సంజీవరాణి చైత్ర లత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు



# కేవీలో పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం(కేవీ)లో సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతుండగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయంలో సీబీఎస్ఈ విధానంలో పదో తరగతి పరీక్షల్లో భాగంగా మ్యాథ్స్ పరీక్ష నిర్వహించగా,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు.పరిశీలనలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషాప్రసాద్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.

# ప్రవేట్ కంపెనీల యందు జాబ్‌లు

## -జిల్లా ఉపాధి కల్పనా అధికారి నీల రాఘవేందర్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నిరుద్యోగ యువత ప్రముఖ ప్రవేటు కంపెనీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రాజన్న సిరిసిల్ల బ్రాంచ్

**పోస్ట్ :** బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్

**క్వాలిఫికేషన్ :** ఎనీ డిగ్రీ

**జెండర్ :** పురుషులు మాత్రమే

**వయస్సు :**35 లోపు

రాజన్న సిరిసిల్ల జిల్లా లోని అన్ని మండలాల నుంచి 20వరకు వేకెన్సీలు కలవు.తేదీ 19.02.2026 గురువారం సిరిసిల్ల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రాజన్న సిరిసిల్ల అద్వర్యంలో సిరిసిల్ల ఎంప్లాయిమెంట్ ఆఫీసు ×ణూజ ఖీ16 నందు ఉద్యోగాలు , కల్పించేందుకు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ నీల రాఘవేందర్ తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు నెలకు జీతం : 16,000/- నుంచి 40,000/- రూా ణూా వేతనం ఉంటుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా లోని అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువకులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫీలతో రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ఎంప్లాయిమెంట్ ఆఫీసు , సిరిసిల్ల నందు తేదీ. 19.02.2026 రోజున ఉదయం 11.00 గంటలకు జరుగు మినీ జాబ్ మేళాకు హాజరుకావాల్సిందిగా నిరుద్యోగ యువకులను శ్రీ రాఘవేందర్ జిల్లా ఉపాధి అధికారి గారు కోరడమైనది మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్.నెం.90103 12496. డిఇఇ సిరిసిల్ల

# 1,50,000 ఎల్ఓసి ఇప్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 17 :** అనారోగ్యంతో బాధపడుతున్న మారుపాక భారతమ్మకు 1,50,000 ఎల్వోసీని రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌కు చెందిన మారుపాక భారతమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మంత్రి శ్రీధర్ బాబుకు భారత మా కుటుంబసభ్యులు ఎల్వొసి కొరకు దరఖాస్తు చేసుకున్నారు.వెంటనే మంత్రి శ్రీధర్‌బాబు జోక్యం చేసుకొని ఎల్ఓసిని మంజూరు చేయించారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా 1,50,000 రూపాయల ఎల్ఓసిని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రుల వ్యక్తిగత సహాయకులు ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.భారతమ్మ కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.



# హత్య కేసులో నిందితుల అరెస్టు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఈనెల 15న బోరె విశ్వనాథ్ అనే వ్యక్తి హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన బోరె విశ్వనాథ్(30) మేడిపల్లి మండలం పొరుమల్ల గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మి అనే వివాహిత మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని పట్టణంలోని బైపాస్ రోడ్డులోని సాయిరాంనగర్లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆలకుంట లక్ష్మి భర్త ఆలకుంట గంగాధర్, అతని బావమరిది బోదసు తిరుపతిలు కలిసి ఇద్దరిని ఏలాగైనా చంపాలని పథకం పన్నారు. ఈనెల 15న సాయిరాంనగర్ బైపాస్ రోడ్డు వద్ద నడుచుకుంటూ వెళు_న్న క్రమంలో గంగాధర్, తిరుపతిలు విశ్వనాథ్ తలపై విచక్షణ రహితంగా దాడి చేయగా, లక్ష్మిపై ఇద్దరు నిందితులు దాడికి యత్నించగా ఆమె స్వల్ప గాయాలతో తప్పించుకుంది. ఈ దాడిలో విశ్వనాథ్ తీవ్రంగా గాయపడగా, స్థానికులు విశ్వనాథ్ను ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి బోరె చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ పి.కరుణాకర్ కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్న క్రమంలో మంగళవారం లింగంపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు నిందితులను పట్టణ సీఐ పి.కరుణాకర్ అదుపులోకి తీసుకోగా, ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించామని డిఎస్పీ రఘుచందర్ తెలిపారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కొనసాగాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), ఫిబ్రవరి-17:** నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కోనసాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో. పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , పంచాయతీ లలో 3వ విద్యుత్ వైర్ లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల జాబితాను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి తప్పనిసరిగా 3వ విద్యుత్ వైర్ ను విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగడానికి వీలు లేదని, నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ వాటిని ఆపివేయాలని , అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ వద్దని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ పాలనలో సర్పంచ్ లను భాగస్వామ్యం చేయాలని, మండల పంచాయతీ అధికారులు రెగ్యులర్గా పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అమావాస్యనాడు అన్న ప్రసాదం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 17 :** అఖిలభారత అయ్యప్ప దీక్ష సేవ సమితి వ్యవస్థాపకుడు రాజు దేశ్పాండే ప్రతి మండలంలో ఉన్న అయ్యప్ప స్వాములు అయ్యప్ప జన్మదిన శుభాకాంక్షలు ఉత్తరా నక్షత్రం, మరియు ప్రతి అమావాస్య రోజు మీ మీ మండల కేంద్రంలో అన్నప్రసాదం వితరణ పిలుపునిచ్చాడు. ఇందుకుగాను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అల్మాస్పూర్ శ్రీను గురుస్వామి, మధు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం రోజు అమావాస్య సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో అన్నప్రసాదం వితరణ చేశారు. ఈరోజు పాలోజు సంతోష్ కావ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సుమారు 100 మంది ప్రయాణికులకు అన్న ప్రసాదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు మండల కేంద్రంలో అన్నతో స్పందించే అవకాశం కల్పించిన గురు స్వాములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ఈ రెండు కార్యక్రమాల సందర్భంగా అన్న ప్రసాదం చేసి అయ్యప్పకు మరియు మన పితృదేవతలకు ఆశీర్వాదాలు ఎల్లవేళలా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రవి, చకిలం మధు గుప్తా, కోలా బాపురెడ్డి, నేవూరి సురేందర్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి, వడ్నాల లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో
# పాలకవర్గమే కీలకం
### జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య.



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17.** గ్రామాల అభివృద్ధిలో పాలకవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కీలకపాత్ర వహించాలి అని పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పేర్కొన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు పరిపాలన పై శిక్షణ కార్యక్రమము మండలంలోని కాట్నపల్లి రైతు వేదికలో నిర్వహించారు. మంగళవారం నుండి ఈనెల 21 వరకు ఐదు రోజులపాటు 14 గ్రామాల వార్డు సభ్యులతో మొదటి విడత,23 నుండి 27 వరకు ఐదు రోజులపాటు 13 గ్రామాల వార్డు సభ్యులతో రెండవ విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణలో వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమంలో 27 గ్రామపంచాయతీల ఉపసర్పంచుల తో పాటు వార్డు సభ్యులు కలిపి మొత్తం 245 మంది హాజరు హాజరయ్యారు అన్నారు. హైదరాబాదులో శిక్షణ పొందిన వారు వీరికి అవగాహన కల్పిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో
# ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి పై పలు తీర్మానాలు చేయడం జరిగింది. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, పున్నశీ.మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక నాయకుని జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (బసంత్ నగర్) ఫిబ్రవరి 17.** పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకుడు పోతుల ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా ఫ్యాక్టరీ అధ్యక్షుడు బయ్యాప్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రసాద్ కు మిత్రులు శ్రేయోభిలాషులు హాజరై ఆయన చే కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. పలువురు అభిమానులు శాలువాతో సత్కరించారు. పలువురు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోతుల ప్రసాద్ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మ దిన వేడుకల్లో ఈదునూరి నారాయణ, జెసిబి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, మేడ గోని రమేష్ గౌడ్, చింత గింజ రమేష్, అభిమన్యు సింగ్ ,మోత్కూరి శ్రీనివాస్, భాస్కర్ ,ఎడ్ల శంకర్, తదితరులు హాజరై పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జెఈఈ మెయిన్‌లో సత్తాచాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ విద్యాలయం విద్యార్థులు జె ఈ ఈ పరీక్షలో సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు. లొత్తునూర్ కు చెందిన కుంటాల ఆదిత్య 68 శాతం, జగదేవుపేట కు చెందిన లక్కాకుల జశ్వంత్ 78 శాతం మార్కులు సాధించి ప్రతిభ కనబరచడంతో వారిని ప్రిన్సిపాల్ తో సహ అధ్యాపక బృందం అభినందించారు.